

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా


Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 252 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 08, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# దేశ ప్రతిష్టతకు రాజ్యాంగమే రక్షణ

- అంబేడ్కర్ రాజ్యం రావాలి
- బౌద్ధ సిద్ధాంతాలను పాటించడంలో ఏమైనా శక్తి దాగుంది ?
- దేశ ఐక్యత కోసం బహుజనులు ఏకమవుతున్నారు
- భారతదేశం పునర్నిర్మించబడాలి
- అంబేడ్కర్ స్థాపించిన దేశానికి నేటి పరిస్థితులకు ఎంతో వ్యత్యాసం ఉంది
- రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం
- భారతదేశ నాశనాన్ని శేభాష్ అని మెచ్చుకుంటున్న అపర మేధావులు
- దేశ రక్షణకు అంబేద్కర్ రాజ్యం ఒక్కటే మార్గం
- దేశ వ్యవస్థను కాలరాస్తున్న ఫ్యూడలిస్ట్ పద్ధతులు
- అంతరించిపోతున్న దేశ విలువలను రాజ్యాంగ రాజ్యం ఒక్కటే కాపాడగలదు
- దేశ సంపదను దోచుకుంటున్నారు దేశ సంకల్పాన్ని నీరుగారిస్తున్నారు
- ప్రజా తీర్పును పక్కదారి పట్టిస్తూ వ్యక్తిగత తీర్పులతో అందలమెక్కుతున్నారు
- డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

బౌద్ధ సిద్ధాంతాలు భారతదేశాన్ని ప్రభావితం చేయగలవని డాక్టర్ బరిగెల శివ అన్నారు.భారతదేశంలో బౌద్ధులు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అవలంబిస్తూ సాటి ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు.మానవ జీవితంలో ఏకాగ్రతను కాపాడుకోవాలంటే బౌద్ధ సిద్ధాంతం ఒకటే మార్గం అన్నారు.ప్రస్తుతం భారతదేశం విపత్తు కాలంలో ఉందని దాని అధిగమించడం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం పాలన రావాలని కోరారు.సంకల్పం గొప్పదైతే సాధించినది ఏమీ లేదనే సూక్తితో రాజ్యాంగ నిర్మాత కలకాలం దేశ ప్రజలను దృష్టిలో పెట్టుకొని అన్ని వర్గాల ప్రజలకు అవకాశాలు దక్కే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్దిస్ట్ గా అవతారం ఎత్తి బౌద్ధ మతాన్ని స్వీకరించడానికి బలమైన కారణం దేశాన్ని ఐక్యపరచడం కోసమేనన్నారు.కాలాలు మారుతున్న ప్రభుత్వాలు మారుతున్న భారత రాజ్యాంగ విలువలు బౌద్ధమత సిద్ధాంతాలు చిరస్థాయిగా నిలిచిపోతున్నాయని అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రంలో బౌద్ధ సిద్ధాంతాన్ని బలపరచడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు.బౌద్ధ సిద్ధాంతాలు పాటించడం వల్ల ఎక్కడ లేని గౌరవం దక్కుతుండడంతో పాటు చిరస్థాయి ఏకగ్రతను సొంతం చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు బౌద్ధసిద్ధాంతాలను.బలంగా నమ్ముతున్నందున జై భీమ్ సంస్థ ఎక్కడ లేని పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్నాయన్నారు.అవమానపు అంచులను దాటుకుని భారత రాజ్యాంగ ప్రభావాన్ని ప్రజల ముందు కనపరచడం కోసం తెలంగాణ రాష్ట్రం అంతా గాలిస్తూ బౌద్ధ సిద్ధాంతాన్ని బలపరుస్తున్నామన్నారు. ప్రజా సంకల్పం స్ఫూర్తిగా డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాన్ని నెలకొల్పారని. ఈ దేశంలో బౌద్ధ ధర్మాన్ని నమ్మేవారికి మాత్రమే సమానత్వం, స్వేచ్ఛ, బంధుత్వం లభిస్తాయని అంబేద్కర్ స్పష్టం చేశారు. దళితులకు రాజకీయ హక్కులు ఇవ్వాలని 1932లో మహాత్మా గాంధీని ఉద్దేశించి లండన్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో పేర్కొన్నారు. సామాజిక న్యాయం స్థాపించాలంటే, పేదలకు రాజకీయ అధికారాన్ని కల్పించాలని

- మిగతా 2లో..

## ఏపీ సమాచార శాఖలో అవినీతిపై దారి తప్పిన దర్యాప్తు

**మహిళా అధికారికి వేధింపులు**

ఆంధ్రప్రదేశ్ (జై భీమ్ న్యూస్)

ఏపీ సమాచార శాఖలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, కొన్ని పత్రికలకు అదనపు చెల్లింపులపై ఏసీబీ దర్యాప్తు పక్కదారి పట్టిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పత్రికలకు మంజూరు చేసిన వందల కోట్ల విలువైన ప్రకటనల వ్యవహారంతో పాటు ఐదేళ్ల పాటు సాగిన అంశాలపై ఏసీబీ, విజిలెన్స్ దర్యాప్తులు సక్రమంగా సాగక పోవడంతో మహిళా ఉన్నతాధికారి దాదాపు ఏడాది కాలంగా పోస్టింగ్‌కు దూరమయ్యారు. ఏపీ సమాచార శాఖలో వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన అక్రమాలపై జర్నలిస్ట్ సంఘాలు ఫిర్యాదు చేయడంతో ఏసీబీ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా పనిచేసిన కేంద్ర ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డితో పాటు మరి కొందరిని ఏసీబీ కొద్ది నెలల క్రితం ప్రశ్నించింది. ప్రకటనల జారీతో

- మిగతా 2లో..



## బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

**42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్**

**బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి**

**రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం**

**బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు**

**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**

2




## మనమూ తగ్గేదేలే అనాల్సిందే

**అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే**

**కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి**

2



## మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

**వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం**

**ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక**

**స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం**

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# దేశ ప్రతిష్టతకు రాజ్యాంగమే రక్షణ

మొదటి పేజీ తరువాయి

అన్నారు. గాంధీ బ్రాహ్మణ భావజాలానికి అనుకూలంగా వ్యవహరించారు. అంబేద్కర్ 1935 అక్టోబర్ 13న జాతీయ బౌద్ధ మహాసభలో మాట్లాడుతూ "నేను హిందువుగా జన్మించానేమో కానీ హిందువుగా మరణించను" అని ఘాటుగా చెప్పారు. బౌద్ధ మతమే సమానత్వానికి దారి తీసే ధర్మం అని ఆయన చెప్పారు. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ, షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వంటి రాజకీయ పాఠశాలలు స్థాపించి, దళితుల రాజకీయ హక్కులకు అంబేద్కర్ బలమైన బాసటగా నిలిచారు. రాజ్యాంగం రూపకల్పన ద్వారా సమానత్వం కల్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న బౌద్ధ మతంలోకి మారి, లక్షల మందికి దిశానిర్దేశం చేశారు. అంబేద్కర్ బ్రాహ్మణేతర శక్తుల సమాఖ్య ఏర్పాటు చేసి రాజకీయ శక్తిగా మారాలని ప్రజల్ని ప్రేరేపించారు.గాంధీ నాయకత్వంలో జరిగిన ముఖ్యమైన ఉద్యమాలలో అంబేద్కర్‌ను పాల్గొనకుండా చేసారు. సత్యాగ్రహ గుండాలు అంబేద్కర్ కేద్ర భావాలను అర్థం చేసుకోలేదు. అంబేద్కర్ స్మారకాల చరిత్రను నాశనం చేసేందుకు ప్రయత్నించారు. తాను గాంధీకి శత్రువిని కాదు. గాంధీ అంబేద్కర్ శత్రువు అని బహిరంగంగా చెప్పారు.రాజకీయాల్లో దళితుల పాత్ర స్వల్పంగా మిగిలిపోవడం, వారి సమస్యల పరిష్కారం జరగకపోవడం మన ప్రజాస్వామ్యానికి దురదృష్టకరం. రాజకీయాలను పునర్నిర్మించాలంటే, అంబేద్కర్ రాజ్యం రావాల్సిందే.అంబేద్కర్ ఆలోచనలు అనుసరించి బ్రాహ్మణీయ విధానాలను ఎదుర్కొని బౌద్ధ ధర్మాన్ని ఆచరించాలనే దీక్ష తీసుకోవాలి.

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

**42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్**
**బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి**
**రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం**
**బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు**
**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

**కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం**
**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**


బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

# మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

**వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం**
**ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక**
**స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని, ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్ధంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ- ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్ధమే. భారత్ కూడా సిద్ధమే అని మోడీ స్పష్టం చేశారు.



# ఏపీ సమాచార శాఖలో అవినీతిపై దారి తప్పిన దర్యాప్తు

మొదటి పేజీ తరువాయి

పాటు, పత్రికలకు టారిఫ్ నిర్ణయించడంలో అయా విభాగాలకు చెందిన అధికారుల సిఫార్సులనే తాను కూడా అనుసరించినట్టు నాటి కమిషనర్ ఏసీబీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్టు తెలుస్తోంది. 2017 నుంచి 19 వరకు సమాచార శాఖ అధికారులు అనుసరించిన విధివిధానాల ఆధారంగానే 2019లో టారిఫ్‌లపై నిర్ణయం తీసుకున్నామని, ప్రకటనల విభాగాన్ని పర్యవేక్షించిన అధికారుల సిఫార్సులను తాను అమోదించినట్టు కమిషనర్ దర్యాప్తు అధికారులకు వివరించినట్టు తెలుస్తోంది. మరోవైపు వైసీపీ ప్రభుత్వంలో సమాచారశాఖలో ప్రకటనల బాధ్యతలు చూసిన జేడీ క్యాడర్ మహిళా అధికారితో పాటు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారిని గత ఏడాది విధుల నుంచి తప్పించారు. కొద్ది వారాల క్రితం ఇంజనీరింగ్ విభాగం అధికారికి విశాఖపట్నం కేంద్రంగా పోస్టింగ్ ఇచ్చారు. జాయింట్ డైరెక్టర్ క్యాడర్‌లో ఉన్న అధికారికి మాత్రం పోస్టింగ్ ఇవ్వలేదు. జేడీ అడ్మిన్ పోస్టులో జోన్ 3 అధికారికి పోస్టింగ్ ఇచ్చారు. సమాచార శాఖలో ఉన్నతాధికారుల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు, ఇతర కారణాలతో మహిళా అధికారికి పోస్టింగ్ ఇవ్వలేదనే ప్రచారం జరుగుతోంది. దాదాపు పది నెలలుగా జీతం లేకపోవడంతో గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాల్లో తన ప్రమేయం లేదని వివరణ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పెద్దలకు పోస్టింగ్ కోసం అభ్యర్థించడంతో ప్రభుత్వంలో కీలక మంత్రి కార్యాలయం నుంచి మహిళా అధికారికి పోస్టింగ్ ఇవ్వాలని ఐ అండ్ పీఆర్ ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. జేడీ క్యాడర్ అధికారికి పోస్టింగ్ ఇవ్వడానికి సుముఖంగా లేని ఆ శాఖ ఉన్నతాధికారులు ఫైల్ సర్క్యులేట్ కాకుండా తొక్కి పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు ఐ అండ్ పీఆర్ అధికారుల ప్రోద్బలంతోనే సోషల్ మీడియాలో మహిళా అధికారిపై దుష్ప్రచారం జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో విజిలెన్స్, ఏసీబీ అధికారుల విచారణలో వాస్తవాలు వెలుగు చూడకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. 2019-24 మధ్య కాలంలో జారీ చేసిన ప్రకటనల్లో 2022 అక్టోబర్ వరకు బాధ్యత వహించిన వారిపై విచారణ జరగక పోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. ప్రధాన తెలుగు దిన పత్రికల్లో ఓ పత్రికకు పూర్తిగా ప్రకటనలు నిషేధించాలనే నిర్ణయంతో పాటు, అత్యధిక సర్క్యులేషన్ ఉన్న పత్రిక కంటే ఎక్కువ టారిఫ్ నిర్ణయించడానికి బాధ్యులైన వారిపై విచారణ జరగలేదని పోస్టింగ్ కోసం ఎదురు చూస్తోన్న మహిళా అధికారి చెబుతున్నారు. ఓ పత్రికకు ప్రకటనలు నిలిపివేయాలనే నిర్ణయంతో పాటు, మరో ప్రధాన తెలుగు పత్రికకు అత్యధిక సర్క్యులేషన్ ఉన్న పత్రికతో సమానంగా ధరను నిర్ణయించడానికి బాధ్యులు ఎవరనే దానిపై విచారణ జరగడం లేదని వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాలకు తనకు కేటాయించిన విధులకు సంబంధం లేదని మహిళా అధికారి వాపోతున్నారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మంత్రులు చెప్పినా మహిళా అధికారికి పోస్టింగ్ ఇవ్వకుండా వేధింపులకు పాల్పడటం వెనుక ఇతర కారణాలు ఉన్నాయని ఉద్యోగ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలపై ఇంటెలిజెన్స్ విభాగం ప్రభుత్వానికి నివేదిక అందించినట్టు తెలుస్తోంది. మహిళా అధికారిని టార్గెట్‌గా చేసుకోవడం వెనుక ఉన్న కారణాలపై నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదిక అందించినట్టు తెలుస్తోంది.

# మనమూ తగ్గేదేలే అనాల్సిందే

**అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే**
**కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

**నామినేషన్లకు 21 చివరితేదీ..25న ఉపసంహరణ**
**సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక**

**న్యూఢిల్లీ ,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్) :**

సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ పక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు.రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు- సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

## సంపాదకీయం

# స్వామినాథన్ సూచనలకు విలువేదీ ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్దతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మిరస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

## రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనూహ్య ఘటన

**ఆసిఫాబాద్,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ పార్టీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయారు.. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు.. చేతికి ఏది దొరికితే వాటిని విసిరేశారు. టేబుల్ పై ఉన్న వాటర్ బాటిళ్లను కాంగ్రెస్ నేత శ్యామ్ నాయక్ పై విసిరేస్తూ రచ్చ చేశారు. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో గురువారం ఉదయం.. రేషన్ కార్డు పంపిణీ ప్రోగ్రాం నిర్వహించారు అధికారులు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రవర్తనతో అక్కడ ఉన్న అందరూ షాక్ అయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఎమ్మెల్యే కోవా లక్షమి సహనం కోల్పోయి కాంగ్రెస్ నేతలు, ప్రజల మీద విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ నాయక్ పై వాటర్ బాటిల్స్ విసురుతూ రెచ్చిపోయారు కోవా లక్షమి. చేతికి ఏది దొరికితే అది విసురుతూ దాడి చేశారు ఎమ్మెల్యే. రేషన్ కార్డుల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వివాదం నెలకొంది.రేషన్ కార్డుల పంపిణీ గవర్నమెంట్ ప్రోగ్రాం అని.. ఇక్కడ రాజకీయాలు మాట్లాడొద్దని అన్నందుకు కాంగ్రెస్ నాయకులు, అధికారులపై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే లక్ష్మి. రాజకీయాలు మాట్లాడద్దని వారిస్తున్నా వినకుండా ఎందుకు మాట్లాడొద్దంటూ తిరిగి కాంగ్రెస్ నాయకులపై దాడికి దిగారు కోవా లక్ష్మి. ఎమ్మెల్యే తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

**చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ**
**పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభిచిన తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రానిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్దర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్ధిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఒఐ÷ు ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.



# తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి

**షూటింగ్‌లకు అనుగుణంగా ఆకర్శించేలా చర్యలు**
**జయేశ్ రంజర్ అధ్యక్షతన ప్రత్యేక భేటీలో నిర్ణయం**

**హైదరాబాద్,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నిర్ణయించారు.ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు- ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్ లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ-, ఏవియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదాపు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమ ల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పరిశ్రమ స్టేక్తో హోల్డర్లతో పాటు-, ఈ సమావేశంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శ్రీమతి స్నేహజ , వల్లూరు క్రాంతి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకలు కూడా పాల్గొన్నారు. ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి ప్రకటించ జరుగుతుందని జయేష్ రంజన్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారితో కలిసి ఫిల్మ్ టూరిజం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ- మేనేజ్‌మెంట్ గచ్చిబౌలి కు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఫిల్మ్ స్టూడియోలు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఫారెస్ట్, ఎండోమెంట్స్ ,హెరిటేజ్ తెలంగాణ వంటి ప్రభుత్వ విభాగాల నుండి దాదాపు ఇరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుండి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ పాలసీలపై చర్చించారు. సింగిల్ విండో వ్యవస్థలో అన్ని సినిమా షూటింగ్ అవసరాల కోసం

# రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో భద్రతా చర్యలు

**బాలకార్మికులు లేకుండా పర్యవేక్షణ**
**అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**ఏలూరు,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో ఎటువంటి బాల కార్మికులు పనిచేయకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లాలోని ఆక్వాకల్చర్ యూనిట్స్ కి సంబంధించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ- సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రీ ప్రాసెసింగ్,ప్రాసెసింగ్ యూనిట్ లో కార్మిక శాఖ సంక్షేమానికి సంబంధించి, మత్స్యకార సంక్షేమ శాఖ, కాలుష్య నియంత్రణ శాఖ, పరిశ్రమ శాఖ, ఎంపెడ్ శాఖలకు సంబంధించిన చట్టాల అమలు ఏ విధముగా జరుగుచున్నాయో పరిశీలించవలసిందిగా సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ లో బాల కార్మికులు లేకుండా చూడాలని అదేవిధంగా మహిళా కార్మికుల పనికి సంబంధించి సంక్షేమ నిబంధనల అమలు చట్టప్రకారం జరగాలని ఆదేశించారు. అంతర్ రాష్ట్ర వలస కార్మికుల పిల్లలు బడి బయట ఉన్నట్లు- గుర్తించినట్లయితే వారిని పాఠశాలలో నమోదు చేయించి తగిన విద్యా వసతులు కల్పించాలని డిఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఆక్వా రైతులకు చేపల మరియు రొయ్యల సాగులో నిషేధిత యాంటీ- బయోటిక్స్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సును ఏర్పాటు- చేయాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉప కార్మిక కమిషనర్, కమిటీ- నోడల్ అధికారి పి. శ్రీనివాస్, సంయుక్త కార్మిక కమిషనర్ ఏ.రాణి జిల్లా మత్స్యశాఖ అధికారి బి.నరసయ్య జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు , కాలుష్య నియంత్రణ అధికారి వెంకటేశ్వరరావు మరియు కర్మాగారాలు, ఎంపెడ్ శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు హాజరయ్యారు.

# తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

**సిఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్సలర్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ- యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ- యూనివర్సిటీ- ఛాన్సలర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ- ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ-తో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీ-కి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ- యూనివర్సిటీ- ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

# ముదరిన శాతవాహన కాలేజీ వ్యవహారం

**ఎమ్మెల్సీ ఆలపాటి బెదిరిస్తున్నారని ప్రిన్సిపాల్ ఫిర్యాదు**
**తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్న ఆలపాటి**

**విజయవాడ,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

విజయవాడలో శాతవాహన కళాశాల వివాదం వ్యవహారం మరో మలుపు తిరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ వంకాయలపాటి శ్రీనివాస్ తనకు టీడీపీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో ప్రాణహాణి ఉందని తనను ఆలపాటి బెదిరిస్తున్నారని రక్షణ కల్పించాలని విజయవాడ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. తాజా పరిణామాలపై స్పందించిన టీడీపీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్.. కీలక వ్యాఖ్యలు చేశారు.. శాతవాహన కాలేజీ ప్రారంభించి 53 యేళ్లు అయ్యింది.. అనేకమంది పెద్దలు సెక్రటరీ లుగా పని చేశారు.. 2011లో నేను సెక్రటరీగా అయిన సమయంలో ఈ ఆస్తిని లోక్ అదాలత్‌లో పెట్టినట్లు- వంకాయలపాటి కామేశ్వరరావు, బోయపాటి అప్పారావు మధ్య వివాదం నడిచింది.. ఆ తరువాత ఈ వివాదం సుప్రీంకోర్టు వరకూ కూడా వెళ్లింది.. ఆ తర్వాత శ్రీనివాసరావు, ప్రజాప్రతిరావులు కోర్టులో గెలిచి కూడా పిటిషన్ వెనక్కి తీసుకోవడం ఆశ్చర్యం కలిగించింది.. ఆ తరువాత కళాశాలను అర్ధరాత్రి పడగొట్టారని.. రిట్ పిటిషన్ లు విత్ డ్రా చేశారని ప్రజాప్రతిరావు కోర్టు ను ఆశ్రయించారు.. వంకాయలపాటి శ్రీనివాసరావు టెంపరరీ ప్రిన్సిపాల్ గా ఉంటూ రికార్డులు బయటకు ఇచ్చారు.. దీనిపై చర్చకు రావాలని నేను కోరినా ఆయన రాలేదు.. ఫోన్ లో ఎందుకు రాలేదని ప్రశ్నిస్తే.. నేను బెదిరించానని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు ఆలపాటి. శాతవాహన కళాశాల నడపాలన్నదే మా ఉద్దేశం అని స్పష్టం చేశారు ఆలపాటి రాజేంద్రప్రసాద్.. ఈ నెల 12న సుప్రీంకోర్టులో కేసు విచారణ ఉన్నందునే ఇప్పుడు వంకాయలపాటి శ్రీనివాసరావు కొత్త డ్రామా ఆడుతున్నారు.. అసలు తాత్కాలిక ప్రిన్సిపాల్ గా ఉన్న శ్రీనివాసరావుకు ఈ వివాదంతో సంబంధం ఏమిటని ప్రశ్నించారు.. పద్దతి మార్చుకో... తప్పు చేయకు అని చెబితే... బెదిరింపులు అంటారా? అని మండిపడ్డారు. ఈ వివాదం లో పోలీసులు కు చిత్తశుద్ధి ఉంటే శ్రీనివాసరావు ను అరెస్టు చేయాలని టీడీపీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో ప్రాణహాణి ఉందని.. రక్షణ కల్పించాలని విజయవాడ పోలీస్ కమిషనర్ కు ప్రిన్సిపాల్ ఫిర్యాదు చేశారు. 2 నెలల క్రితం తనను ఆలపాటి అనుచరులు కళాశాల విషయంలో కిడ్నాప్ చేశారని.. ఆ సమయంలో పోలీసులకు తన కుమారుడు ఫిర్యాదు చేస్తే అర్ధరాత్రి సమయంలో విడుదల చేశారని తెలిపారు. ఇప్పుడు తాజాగా మరోసారి ఆలపాటి తనను ఫోనులో బెదిరిస్తున్నారని వంకాయలపాటి సీపీకి ఫిర్యాదు చేసిన తర్వాత మీడియాకు తెలిపారు. శాతవాహన కళాశాల విషయంలో తన మాట వినాలని లేకపోతే తనను చంపేస్తానని ఆలపాటి బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై డీజీపీకి కూడా ఫోన్ కాల్ ఆడియోను కూడా జత చేసి ఫిర్యాదు చేసినట్టు- వంకాయలపాటి తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కూడా స్పందించారు. శాతవాహన కళాశాలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తాను వంకాయలపాటిని ప్రిన్సిపల్ గా తొలగించాలని కరస్పాండెంట్ కు చెబితే ఆయన వద్దని వారించి శ్రీనివాస్ ను తన దగ్గరకు తీసుకువస్తానని చెప్పారని శ్రీనివాస్ రాకపోతే తాను ఫోన్ చేసిన మాట వాస్తవమన్నారు. అయితే తాను చంపేస్తానని బెదిరించలేదని కేవలం చట్టపరంగా చర్యలు తీసుకుంటానని తెలిపానన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# తెలంగాణ ఎం.ఎస్.ఎం.ఈ,ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల పై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**జై భీమ్ న్యూస్ న్యూఢిల్లీ**

తెలంగాణ చిన్న, సూక్ష్మ మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిపై కేంద్రం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్ సభలో ప్రశ్నించారు.. ఈ మేరకు స్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే వివిధ పథకాల ద్వారా తెలంగాణ ఎం.ఎస్.ఎం.ఈ లకు అందుతున్న మద్దతును వివరించారు. ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన చిన్న పరిశ్రమలు యంత్రాలు కొనుగోలు చేసేందుకు గరిష్టంగా రూ.25 లక్షల వరకు 40% సబ్సిడీ అందేలా ఎన్.ఎస్. ఎస్.హెచ్ పథకం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టుకునే వారికి 25%-%35% సబ్సిడీ, పట్టణాల్లో 15%-%25% సబ్సిడీ అందేలా పి. ఎం.ఈ.జీపీ.పథకం ఉంది. ఎస్.సి, ఎస్.టి, మహిళలకు మరింత ప్రయోజనం ఉందని తెలిపారు. హస్తకళల ఉత్పత్తులు చేసే వారికి విదేశీ ప్రదర్శనల్లో పాల్గొనడానికి సహాయం, రిజిస్ట్రేషన్, సర్టిఫికేషన్ ఖర్చులను భరిస్తున్న ఐసీ పథకం ఉందని పేర్కొన్నారు. జాతీయ హస్తకళల అభివృద్ధి పథకం (ఎన్.హెచ్. డి. పి) ద్వారా తెలంగాణ కళాకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ ప్రమోషన్ లభిస్తోందని వివరించారు. అంతేకాకుండా డిజిటల్ మార్కెటింగ్ కోసం టీం, పిఎం.ఎస్, ఎం.ఎస్.ఎం.ఈ గ్లోబల్ మార్ట్ వంటి పథకాల ద్వారా ఎం.ఎస్.ఎం.ఈ లు ఒండీసీ, ఎక్కండిండియా.కం వంటి ఈ-కామర్స్ సైట్‌లపై ఉత్పత్తులు అమ్మే అవకాశం కల్పించామన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత కృషి చేయాలన్నారు.



# వైదసిబ్బంది ద్వారా ఆల్బండాజోల్ మాత్రలు పంపిణీ

**డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి**

**వరంగల్ జిల్లా, జై భీమ్ న్యూస్**

జాతీయ నూలిపురుగుల నివారణ కార్యక్రమము గురించి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జాతీయ నూలిపురుగుల నివారణ కార్యక్రమం ఆగస్ట్ 11న, తిరిగి ఆగస్ట్18,2025న నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. జిల్లాలో 1328 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో 96214 బాలురు 99954 బాలికలు, మొత్తం 196168 విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని కోరారు. పిల్లలలో నులిపురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎన్జీవోస్ మొదలగువారు ప్రజలలో అవగాహన కల్పించాలని జాతీయ నులిపురుగుల కార్యక్రమమును విజయవంతం చేయాలని అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగినది దానికి అనుగుణంగా ప్రతి నులిపురుగుల పంపిణీ కేంద్రాలకు సంబంధించిన మెడిసిన్స్, ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినదని దానికి అనుగుణంగా కార్యక్రమమును నిర్వహిస్తామన్నారు. ఆల్బెండజోల్ టాబ్లెట్స్ తీసుకోవడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు ఒకవేళ సమస్యలు వచ్చినా కూడా వెంటనే సంబంధిత వైద్యాధికారి సిబ్బంది ద్వారా సేవలందిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్, కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ రవీందర్, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# చేనేత ఉత్పత్తులు మరింత ఆదరణ పొందేలా ఉండాలి






**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా చేనేత ఉత్పత్తులను తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేనేతలకు సూచించారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాళోజీ సెంటర్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేనేత నడక (హ్యాండ్లూమ్ వాక్) కార్యక్రమాన్ని నిర్వహించారు. చేనేత నడక ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో 800 మంది నేత కార్మికులు ఉన్నారని చేనేత రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీ కూడా ప్రభుత్వం చేసిందన్నారు. చేనేతను ప్రోత్సహించే విధంగా సలహాలు సూచనలు చేశారని తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేస్తున్న బెడ్ షీట్స్, టవల్స్, ఇతరత్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఇంకా ఏవైనా ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఇతర సంస్థలు స్కూల్స్, గురుకులాలు, హాస్పిటల్స్ ఉన్నాయి కాబట్టి వాటికి కూడా డైరెక్ట్ గా చేనేత ద్వారా అందించే వీలు ఉందా అనేది ఆలోచిస్తామన్నారు. చేనేత ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలకు సంబంధించిన టెస్కో స్టాల్స్ ను నెలకోసారి ఐడిఓసీలో పెట్టాలన్నారు. జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్నాయని అందరికీ తెలియజెప్పేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దాదాపుగా 500 మంది వరకు ప్రజలు కలెక్టరేట్ కు వస్తుంటారని, జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్న విషయం వారికి కూడా తెలియాలన్నారు. మార్కెట్ లో వేటికి మంచి ఆదరణ ఉందో వాటిని చేనేతలు ఉత్పత్తి చేయాలని సూచించారు. మార్కెట్లో వేటికి డిమాండ్ ఉందో వాటి గురించి చేనేత కార్మికులు తెలుసుకోవాలని కోరారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇచ్చేవిధంగా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా చేనేత సంబంధించిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యతను ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. చేనేత పై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**ఎన్నికల నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల నేడు విడుదల చేశారు. 2025%-%2028 కాలపరిమితికి గల ఈ ఎన్నికల ద్వారా ఒక అధ్యక్షుడు, ఇద్దరు ఉపాధ్యక్షులు, ఒక ప్రధాన కార్యదర్శి, ఇద్దరు సంయుక్త కార్యదర్శులు, ఒక ట్రెజరర్, 8 మంది కార్యవర్గ సభ్యుల ప్రతినిధులను ఎన్నుకోనున్నారు, ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల సమర్పణ తుది తేదీ ఆగష్టు 12 సాయంత్రం 5:00 గంటల వరకు, నామినేషన్ల పరిశీలన అదే రోజు సాయంత్రం 6:00 గంటలకు, నామినేషన్ ఉపసంహరణకు గడువు ఆగష్టు 13 సాయంత్రం 4:00 గంటల వరకు పోటీదారులకు గుర్తుల కేటాయింపు అదే రోజు సాయంత్రం 6:00 గంటలకు, అనంతరం ఎన్నికల నిర్వహణ ఆగష్టు 22 ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఉంటుంది అని, యూనివర్సిటీ కాలేజీ, వరంగల్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, సుబేదారి, హనంకొండ, యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కొత్తగూడెం ఎన్నికల కేంద్రాలు ఉన్నాయి, ఈ వివరాలను ఆచార్య రాజేందర్ కట్ల విడుదల చేసిన అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# నిరుద్యోగులకు శుభవార్త

**"మెగా జాబ్ మేళా"**

**ఆర్యవైశ్య మహాసభ వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత జాబ్ మేళా**

**350 కంపెనీలు పాల్గొంటున్నాయి**

**2000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నవి వినియోగించుకోండి**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

మంగళవారం నాడు ఉచిత జాబ్ మేళా నిర్వహించబడుతుంది. స్థలం: రాధాకృష్ణ గార్డెన్స్ (మహేశ్వరి గార్డెన్స్) చౌరస్తా వరంగల్ ఉద్యోగాలకు అర్హత : ఎస్.ఎస్.ఎస్సి, ఐ.టి.ఐ, డిప్లమా, డిగ్రీ, ఎం.బీ.ఏ, బీ.టెక్, ఫార్మసీ, 2019నుండి2025. వరకు ఏదైనా డిగ్రీ పాసైన విద్యార్థిని, విద్యార్థులు అర్హులు సంప్రదించవలసిన వారు: పుల్లూరు చందర్ హెచ్.ఆర్ & కోఆర్డినేటర్ సెల్ నంబర్: 9000937805 దొడ్డ మోహన్ రావు:9989603239.

# కే.యూ పరిపాలన భవనంలో ముందస్తుగా రక్షాబంధన్‌ను ఘనంగా ప్రారంభించిన బోధనేతర ఉద్యోగాణిలు



**జై భీమ్ న్యూస్ కే. యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర మహిళా ఉద్యోగినులు డాక్టర్ ఎస్. సుజాత, బి. కృష్ణవేణి ఆధ్వర్యంలో, విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ముందస్తుగా రక్షాబంధన్ పండుగను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ హబీబుద్దిన్ లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి గారు, "విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి తోడ్పాటు అవసరం. ఉద్యోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు, అవకాశాలు అందుబాటులో ఉంటాయి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ ఆర్. శ్రీలతాదేవి, సూపరింటెండెంట్‌లు హేమా రాణి, పి. నర్మద, ఎస్. పద్మావతి, ఇతర విభాగాల మహిళా సిబ్బంది పాల్గొన్నారు. వారు తమతో పని చేసే పురుష ఉద్యోగులకు రాఖీలు కట్టి, స్వీట్లు పంచారు. డిప్యూటీ రిజిస్ట్రార్ పి. శ్రీధర్, సహాయ రిజిస్ట్రార్‌లు డాక్టర్ కోలా శంకర్, డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల,తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు**

**బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్ల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ బాలసముద్రం లోని రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నామని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ ల వారీగా తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్ సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# ఈ నెల 12 నుండి 21 వరకు గ్రేటర్ వరంగల్‌లో తీజ్ ఉత్సవాలు






**తీజ్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలి - మాజీ ఎంపీ సీతారాం నాయక్**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ జెడిఏ ధర్మనాయక్ కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

గ్రేటర్ వరంగల్‌లో ఈనెల 12 నుండి తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. గురువారము హనుమకొండలోని గిరిజన భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తీజ్ తేదీల పోస్టర్ను రిటైర్డ్ జెడిఏ జాటోతు ధర్మనాయక్, నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ.. 12.8.2025 మంగళవారం రోజున గోధుమలు నానబెట్టుట 13.8.2025 బుధవారం రోజున గోధుమ లను బుట్టలో విత్తడం 14.8.2025 గురువారంరోజున బోరడి తీజ్ 15.8.2025 నుండి 16,17,18 వరకూ రోజువారి కార్యక్రమాలు. 19.8.2025 మంగళ వారం ధమోలీ తీజ్ 20.8.2925 బుధవారం రోజున గణ్ గోర్ తీజ్ , 21.8.2025 గురువారం రోజున (కడావ్, సేవాలాల్ మహారాజ్ భోగ్, మేరమ యాడిన బోకడేరో పూజ) తీజ్ పండుగ వేడుకను నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీజ్ పండుగ పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించాలని, రాష్ట్ర పండుగగా తీ జ్ ను గుర్తించాలని అలాగే తమ సంస్కృతి సంప్రదాయ వేడుకలు గిరిజన భవన్ లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఈ వేడుకకు రాష్ట్రంలోని అన్ని రంగాల్లో ఉన్న ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని , గ్రేటర్ లోని గోర్ బంజారా లందరూ 12వ తేదీ నుండి 21వ తేదీ వరకు ప్రతిరోజు జరిగే ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు వినోద్ లోక్ నాయక్, గుగులోతు రాజు నాయక్, మాలోతు నాను నాయక్ బాదావత్ బాలాజీ నాయక్, కేలోతు బిక్షపతి, భూక్యా రాజు నాయక్, డాక్టర్ మాలోతు చందు నాయక్, బోడ నరసింహా నాయక్, ధరావత్ కిషన్ నాయక్, దుంగ్రోత్ కిషోర్, భూక్య భద్ర, మాలోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది చీర భరత్ కుమార్ - కళాకారుడు కంచ నర్సింగరావులకు చిరు సన్మానం





**అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా రెండవ సారి భరత్ కుమార్ నియామకం**

వరంగల్ జై భీమ్ న్యూస్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉరుసు కరీంబాద్ 40వ డివిజన్ కురుమ సేవా భవనంతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కురుమ సేవా సంఘం అధ్యక్షులు ఏరా కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి గౌడ శ్రీనివాస్ మాట్లాడుతూ మన కులంలో అనేక రంగాలలో సేవ చేసిన, సేవ చేస్తున్న ఆణిముత్యాలు లాంటి కళాకారులు, విద్యావేత్తలు అనేకానేక రంగాలలో ఉన్నారని అన్నారు. వారందరినీ ప్రోత్సహించే దిశగా అత్యుత్తమ ప్రతిభ కనిపించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆత్మీయ పురస్కారాలు, సేవ చేసిన వారికి ఆత్మీయ సన్మానం చేసి వారికి గుర్తించి గౌరవిస్తామని అన్నారు. అదేవిధంగా అనేక సమస్యల మీద పోరాటం చేస్తూ, అనాథలకు ఆధార్ కార్డు ఇప్పిస్తూ, ఓటు హక్కుమీద అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, 2017 సం.లో హన్మకొండలో దాదాపు 13 మంది చిన్నారులను నిర్బంధించి వేశ్య గృహాలకు తరలిస్తున్న అంతర్జాతీయ ముఠా గుట్టు రట్టు చేసి, చిన్నారుల, వారి కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపి మానవ హక్కుల వేదికగా జాతీయస్థాయిలో రెండవసారి అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం పబ్లిక్కులేషన్ ఆఫీసర్ గా ఎన్నికై జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని అందుకున్న ప్రముఖ న్యాయవాది, మానవతావాది, మహాత్మా జ్యోతి బా పూలే జాతీయ అవార్డు గ్రహీత చీర భరత్ కుమార్ కు, జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేతలో జాతీయ నాయకుల ఫోటోలను అల్లినందుకు అంతరించి పోతున్న చేనేత కలలను బ్రతికిస్తున్నదుకుగాను కొండా లక్ష్మణ్ బాపూజీ జాతీయ చేనేత అవార్డు ఎన్నికై అవార్డులు తీసుకున్న కంచ నర్సింగరావులకు 10వ తేదీ ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు మన కురుమ సేవా భవనంలో ఆత్మీయ సన్మానాన్ని ఏర్పాటు చేశామని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపళ్ళ రవి హాజరవుతున్నారని అన్నారు. కుల బంధువులు, అభ్యుదయవాదులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు , సంఘ బాధ్యతలు అందరూ కూడా సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సేవా సంఘం నాయకులు మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్, మంగ రమేష్, అన్న శ్రీనివాస్, కొలుపుల కుమారస్వామి, చెరాలు నీల యాకయ్య, బాలుగు అశోక్, మరుపల్ల శివ, అన్న నాగేశ్వరరావు, కుండే సదానందం, కుండే రాజు, ఆరే రవి, అన్న రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా మహిళా ఉద్యోగులు వేడుకల్లో పాల్గొన్న వారందరికీ రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీ చేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు అనుక్షణం అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని వారికి అన్నలుగా పూర్తిస్థాయి అండదండలు అందిస్తామని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో,వ్యక్తిగత జీవితంలో మా అన్నలుగా మమ్మల్ని కంటికి రెప్పలా చూసుకుంటున్న టీ.ఎన్.జి.ఓస్ కుటుంబ సభ్యులు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ కోశాధికారి తనికెళ్ల రాజేష్ గౌరవాధ్యక్షులు




శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మీప్రసాద్, జిల్లా మహిళా నేతలు రాజ్యలక్ష్మి, పావని, శ్రీలత, శ్రీవాణి, ఇందిరా,సరస్వతి, ప్రియదర్శిని,అశ్వినీ, మాధవి, రేణుక, కళ్యాణి, పద్మ ,సింధు, రజిత, నాగరాణి, ప్రవళిక,సురేష్ ,సలీం,రాజేశ్వర్ రెడ్డి,భగవాన్ రెడ్డి, రమేష్, సుధాకర్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మంథని శంకర్‌కు డా. సి. నారాయణ రెడ్డి సాహిత్య పురస్కారం వచ్చిన సందర్భంగా అభినందించిన కే.యూ, వి.సి ప్రతాప్ రెడ్డి



జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ మంథని శంకర్, హైదరాబాద్, మహాకవి సినారె కళాపీఠం నుండి ప్రతిష్టాత్మకమైన "డాక్టర్ సి. నారాయణ రెడ్డి సాహిత్య పురస్కారం" పొందారు. ఈ అవార్డును హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్ధారెడ్డి గారి చేతులమీదుగా అందుకున్నారు. పురస్కారం అందుకున్న డాక్టర్ మంథని శంకర్ ను కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆర్ట్స్ విభాగాల ఇంచార్జ్ డీన్ ఆచార్య సురేష్ లాల్, అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్. వాసుదేవరెడ్డి, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు అభినందించారు.

**కాకతీయ విశ్వవిద్యాలయం మహిళా ఉద్యోగుల అభ్యర్థన మేరకు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాలనుసరించి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆగస్టు 8వ తేదీ వరలక్ష్మి వ్రతం దృష్ట్యా ఉదయం సగం రోజు సెలవు ప్రకటిస్తూ సర్క్యులర్ విడుదల చేశారు. ఈ సెలవు విశ్వవిద్యాలయం లోని మహిళా బోధనా మరియు బోధనేతర ఉద్యోగులకు వర్తించనుంది అని సర్క్యులర్‌లో విడుదల చేశారు.**

- జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

## డాక్టరేట్ పొందిన రమాదేవి

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



విశ్వవిద్యాలయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధకురాలు రమాదేవి.డి కి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్తోరాటే ప్రకటించారు, డాక్టర్ రమాదేవి డి. "హ్యూమన్ రిసోర్స్ ప్రాక్టీసెస్ ఇన్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ %-% ఎ స్టడీ ఆన్ ఎల్.ఐ.సి వరంగల్" అనే అంశం పై విభాగ విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ టి. వి. సుజాత కుమారి పర్యవేక్షణలో పూర్తీ చేసారు, డాక్టర్ రమాదేవి డి ని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు అభినందించారు.

## అఖిలభారత కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశం

**పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లి శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు**





జై భీమ్ న్యూస్ న్యూ ఢిల్లీ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోసం నిన్న జంతర్ మంతర్లో జరిగిన పోరాటం సంబంధించిన వివరాలు ఖర్గేకు అందజేసిన రాష్ట్ర సీఎం మంత్రులు. ఈ విషయంలో పార్లమెంటరీ పోరాటం ఏ విధంగా చేయాలన్నా విషయంపై రాష్ట్ర నేతలకి దిశానిర్దేశం చేసిన ఖర్గే.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# బొల్లికుంట గ్రామంలో దారుణం అని తప్పుడు ప్రచారం

**కోర్టు వేలంపాటలో కొనుగోలు చేసిన పొలంలోకి వెళ్లకుండా దాడి ఘటన**




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో దారుణం జరిగిందని ఒక వర్గం తప్పుడు ప్రచారం చేస్తుందని దొంతి ఇంద్రసేనారెడ్డి అన్నారు.బొల్లి కుంట గ్రామానికి చెందిన సోల్తి రాజాగౌడ్, సోల్తి రామస్వామిల భూమిని న్యాయస్థానం 1979లో వేలం వేయడంతో దొంతి వెంకట్ రెడ్డి కొనుగోలు చేసి తన కొడుకు అయిన దొంతి ఇంద్రసేనారెడ్డి పేరు మీద భూమిని పట్టా చేయడంతో కొంతకాలం క్రితం ఇంద్రసేనారెడ్డి కుటుంబీకులు ఒక గదిని నిర్మించుకున్నారు. జిల్లా కలెక్టర్ ఇతర అధికారుల సైతం ఆ పొలం ఇంద్రసేనారెడ్డి దేనని ఎన్నో మార్లు స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిన కూడా సోల్తి రాజా గౌడ్,సోల్తి రామ స్వామి వారు తమను ఇబ్బందుల గురిచేస్తూ మానసికంగా వేధిస్తున్నారని మీడియా ఎదుట వాపోయారు. గత రెండు రోజుల క్రితం న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకు తమ పొలంలో పత్తి విత్తనాలు వేసేందుకు వెళ్లగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు తమపైనే దాడి చేసి తిరిగి మేమే వారిపై దాడి చేసినట్లు చిత్రకరించి తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... ఇప్పటికైనా ఈ సంఘటనపై ఉన్నత అధికారులు లోతుగా దర్యాప్తు జరిపి తమకూ తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఇంద్రసేనారెడ్డి అధికారులు వేడుకుంటున్నారు.

# రాజ పల్లిలో కోకో వాలీబాల్ కోర్టులు ప్రారంభించిన సీఐ



**నర్సంపేట, జై భీమ్ న్యూస్**

నర్సంపేట మండలం రాజపల్లి గ్రామంలో కో కో మరియు వాలీబాల్ కోర్టులను ముఖ్య అతిథిగా హాజరై సిఐ రఘుపతి రెడ్డి ప్రారంభించారు సీఐ మాట్లాడుతూ మొబైల్ వాడకాన్ని యువత పిల్లలు తగ్గించి క్రీడల వైపు దృష్టి సారించాలని పిల్లలకు తెలియజేశారు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి ఈ ఆటల పోటీలు ఉపయోగపడతాయ అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై గూడ అరుణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు కేటాయించిన స్థలాన్ని సందర్శించిన వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్




**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు కేటాయించిన స్థలాన్ని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ఐపీఎస్ సందర్శించారు.గతంలో పోలీస్ స్టేషన్ కు ఒక ఎకరం మాత్రమే కేటాయించారని,తర్వాత ఎమ్మెల్యే నాగరాజు ను అడగగా పక్కన ఉన్న రెండు ఎకరాల గవర్నమెంట్ స్థలాన్ని ఎమ్మార్వో సహకారంతో ఇప్పించారని డీసీపీ పేర్కొన్నారు. త్వరలోనే పోలీస్ స్టేషన్ కట్టిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐనవోలు పాత్ ఫైండర్ స్కూల్ ప్రిన్సిపల్, టీచర్లు ,విద్యార్థులు మరియు మామునూరు ఏసీపీ వెంకటేష్ ,సీఐ రమేష్ , పర్వతగిరి సీఐ రాజగోపాల్, మామునూరు ఎస్సై శ్రీకాంత్ ,తహసీల్దార్ విక్రమ్,ఐనవోలు ఎస్సై పస్త%శీ% శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ పరిపక్వత లేని నేత

ఒంగోలు,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్): కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పూర్తి నిరాధారమని భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. రాహుల్ ఆరోపణలు పరిపక్వత లేని విధంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఒంగోలులో మీడియాతో మాధవ్ మాట్లాడారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కర్ణాటక ఎన్నికల సంఘం స్పందించి ఆధారాలు సమర్పించాలని కోరింది. లేదంటే ఆ వ్యాఖ్యలను ఉపసంహకరించుకోవాలని కోరినా ఆయన స్పందించలేదు. ఇదే ఆయనలో పరిపక్వత లేదని చెప్పేందుకు ఉదాహరణ. రాహుల్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పిస్తే న్యాయం చేయలేకపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై దృష్టి సారిస్తాం.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి






**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవోలు,**
**తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భూసమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భూభారతి దరఖాస్తుల విచారణ, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల తహసీల్దార్లను ఎన్నెన్ని దరఖాస్తులకు ఎన్ని నోటీసులు ఇచ్చారు, ఎన్ని విచారణ చేశారు, ఇప్పటివరకు ఎన్నింటిని పరిష్కరించారనే వివరాలను, ఒక్కరోజుకు ఎన్ని పరిష్కరిస్తున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులలో విచారణ నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రతి రోజు కనీసం పది దరఖాస్తులపై విచారణ చేయించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు బండి నాగేశ్వరరావు, బావు సింగ్, చల్లా ప్రసాద్, మారపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్..**

హనుమకొండ కుడా ఆఫీస్ సమీపంలోని హనుమకొండ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కరించటానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారుల తో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయాల నుండి ఆర్డీవో కార్యాలయానికి వచ్చే భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# విద్యార్థులకు షీ టీం, భరోసా అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ సునంద






**మహబూబాబాద్, జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా జడ్పీహెచ్ఎస్ కంకర బోర్డ్ హైస్కూల్ మహబూబాబాద్ నందు షీ టీం భరోసా, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్,డ్రగ్స్, మత్తు పదార్థాలు, మైనర్ డ్రైవింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ సి టీం ఎస్సై సునంద అన్నారు. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మహబూబాబాద్ లో దాదాపు 220 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో నిర్వహించినారు. విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ మాలోత్ కోట్య నాయక్ మరియు హైస్కూల్ అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, సౌభాగ్య, రమేష్ భరోసా స్టాఫ్ జోష్ణ, రేణుక పాల్గొన్నారు.

# కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన..చేనేత

అమరావతి : చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచిందని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాన్ అన్నారు. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్లు- వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు- థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు-కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. ?చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది.

# నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తొ ముమ్మరంగా పోలీస్‌ల తనిఖీలు

**డ్రగ్స్ నీ పేలుడు పదార్థాలను పసిగడతాయి**
**ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు చేపడుతాం**
**యువత మత్తుకు బానిస కావద్దు**
**డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం.**
**చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదు**
**పస్రా Si ఏ.కమలాకర్**





**పస్రా, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పస్రా సీఐ పి. దయాకర్ సూచనల మేరకు ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా గురువారం గోవిందరావుపేటలో స్థానిక ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో బస్టాండు , చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ. ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి, డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు . ఇవి మామూలు డాగ్స్ కాదు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని . డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పస్రా ఎస్సై ఏ. కమలాకర్ తెలిపినారు.

# ములుగు మల్లంపల్లి బ్రిడ్జి కుంగిపోవడంతో వాహన రాకపోకలు బంధు





**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లాలోని నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల కేంద్రంలోని ఎస్ఆర్ఎస్పీ కాలువ బ్రిడ్జి కొంగిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ములుగు నుండి వరంగల్ వెళ్లే వాహనాలు.. అదేవిధంగా వరంగల్ నుండి ములుగు కు వచ్చే అన్ని వాహనాలు వయా అబ్బాపూర్, రేగొండ, పరకాల గుడేప్పాడ్ అదేవిధంగా హనుమకొండ నుండి ములుగు వచ్చే వాహనాలు గుడేప్పాడ్, రేగొండ అబ్బాపూర్, ములుగు నుండి రాకపోకలు సాగించాలని స్థానిక పోలీస్ శాఖ గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయి ఉన్నట్టుండి ఈరోజు సాయంత్రం బ్రిడ్జి ఒకసారిగా కుంగిపోవడంతో వాహన రాకపోగాలకు అంతరం ఏర్పడగా వెంటనే స్పందించిన స్థానిక పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ వైపుగా వాహనాలు రా వద్దని పోలీసులు హెచ్చరించారు.

## కాంగ్రెస్ పాలనలో కన్నీరు పెడుతున్న గ్రామాలు

**బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రఘువంశీ గౌడ్**

**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**



కాంగ్రెస్ పాలనలో గ్రామాలు కన్నీళ్లు పెట్టుకునే దుస్థితి దాపురించిందని..ఇదేనా కాంగ్రెస్ సర్కారు చెప్పుకునే ప్రజాపాలన అని బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రఘువంశీ గౌడ్ ఏద్దేవా చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 20 నెలలు దాటిందన్నారు.ఈ ప్రభుత్వం చేతకానితనంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎన్నికలు పెడితే ప్రజలు ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని కాలయాపన చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో తిరిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.ఇప్పటి వరకు గ్రామ పంచాయతీలను గాలికొదిలేసి కనీస అవసరాలు తీర్చలేని దినాస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తుందన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి వచ్చిందటే ప్రభుత్వ పాలనా ఏ విధంగా ఉందొ అర్ధం చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం చేతకాక ప్రభుత్వ ఉద్యోగులపై భారం పెట్టి వారిని అప్పుల పాలు చేస్తుందని మండిపడ్డారు.వర్షాకాలం మొదలైంది గ్రామాలలో పారిశుధ్య కార్యమాలు, ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామ పంచాయతీలకు నిధులు లేవు గ్రామల అభివృద్ధిపై ద్యాసే లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు గ్రామ పంచాయతీలకు ఒక్క పథకం కూడా కేటాయించక పోవడం పల్లెలపై ఎంత ప్రేమ ఉందొ అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో చేతకాని ప్రభుత్వమని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజలు ఛీత్కరించినా బుద్ధి మారదా

**తిరుపతి వైకాపా నేతల తీరుపై లోకేశ్ ఆగ్రహం**

**అమరావతి,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరుల తీరుపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైకాపా నేతలు ఓ యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు- తెలిపారు. ఇలాంటి దాడులకు ఏపీలో చోటు-లేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రఫ్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైకాపా నేతల విచక్షణా రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు. బుధవారం రాత్రి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు తీసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు.

## ముగ్గురి వ్యక్తుల వద్ద గుడుంబా పట్టివేత

**ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్**

ఏటూరు నాగారం ఎస్సై రాజ్ కుమార్ ఈరోజు ఉదయం తన సిబ్బందితో బస్టాండ్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు చేతిలో బ్యాగుతో అనుమానాస్పదంగా కనిపించగా అట్టి వ్యక్తులను పట్టుకొని విచారించి తనిఖీ చేయగా వారి వద్ద 55 లీటర్ల గుడుంబా దొరకగా అట్టి మొత్తాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రచిత్ర,నరేష్ ,ఏఎస్ఐ సుబ్బారావు, హెడ్ కానిస్టేబుల్ బాబాజీ మరియు కానిస్టేబుల్స్ ధ్రువ, నాగలక్ష్మి పాల్గొన్నారు.



## మంత్రి సీతక్క-అన్నపూర్ణా దేవి భేటీ ములుగు జిల్లాకు రూ.10 కోట్లు నిబంధనలతో కేంద్ర మంజూరు



**ఢిల్లీ(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, ఢిల్లీలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సమావేశంలో,తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ నిధుల విడుదల,అనేక అభివృద్ధి పథకాల అమలు,రాష్ట్రంలో అంగన్‌వాడీ సేవల బలోపేతం వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. మంత్రి సీతక్క కేంద్రానికి చేసిన ప్రధాన విజ్ఞప్తులు మిషన్ వత్సల్య పథకం కింద 22,000 అనాథ పిల్లల సంరక్షణకు 105 కోట్లు పీవీటీజీ ప్రాంతాల్లో 216 అంగన్‌వాడీ కేంద్రాల కోసం 5 కోట్లు పోషణ అభియాన్ కింద పెండింగ్ ఉన్న ?71 కోట్లు మరియు అదనంగా 17 కోట్లు కౌమార బాలికల నైపుణ్యాభివృద్ధికి ?220 కోట్లు అడోలెసెంట్ గర్ల్స్ ప్రోగ్రామ్ కింద 7 కోట్లు గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ?54 కోట్లు (4వ త్రైమాసిక నిధులు) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి 200 కోట్లు ఈ నిధులు రాష్ట్రంలోని మహిళా,శిశు సంక్షేమ రంగాల అభివృద్ధికి కీలకంగా ఉపయోగపడతాయని మంత్రి సీతక్క వివరించారు. కేంద్ర మంత్రి హామీ,ములుగు జిల్లాకు నిర్భయ నిధులు మంజూరు. ఈ విజ్ఞప్తులపై స్పందించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి, ములుగు జిల్లాకు నిర్భయ ఫండ్ కింద రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పెండింగ్ నిధులన్నీ త్వరితగతిన విడుదల చేయాలని హామీ ఇచ్చారు.

తెలంగాణ చేనేతకు గౌరవం..

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని,మంత్రి సీతక్క తెలంగాణ చేనేత చీరను కేంద్ర మంత్రికి బహుమతిగా అందించారు. దీనిని అభినందించిన అన్నపూర్ణా దేవి,తెలంగాణ చేనేతకు తన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గర్భవతిని హత్య చేసిన నేవీ అధికారి

**సమాచారం అందుకుని అరెస్ట్ చేసిన పోలీసులు**

**లక్నో,ఆగస్ట్7(జై భీమ్ న్యూస్):**

ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో దారుణం చోటు-చేసుకుంది. గర్భవతిగా ఉన్న భార్యను హత్య చేసిన ఆరోపణలతో ఓ మర్చంట్ నేవీ అధికారిని లక్నో పోలీసులు అరెస్ట్ చేశారు. ఆగస్టు 5న గోమతినగర్ ఎక్స్టె-న్షన్‌లోని అపార్ట్‌మెంట్‌లో 31 ఏళ్ల నేవీ అధికారి అనురాగ్ సింగ్ భార్య అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. దీంతో సింగ్ పై అతని మామ లక్నో పోలీసులు ఫిర్యాదు చేశాడు. తన కూతురు మధును భర్త అనురాగ్ సింగ్ చిత్రహింసలు పెట్టి హత్య చేశాడని ఆమె తండ్రి ఫతే బహదూర్ సింగ్ ఆరోపించారు. పెళ్ళైన ఆరు నెలలకే వరకట్నం కోసం శారీరకంగా, మానసికంగా హింసించాడని.. అంతేకాదు, ఆమె తన గర్భాన్ని తొలగించాలని అనురాగ్ వేధించాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో అనురాగ్ పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఆగస్టు 5న ఫతే బహదూర్ సింగ్ తన కుమార్తె హత్య గురించి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. అపార్టుమెంట్ లోని తన గదిలో ఉరివేసుకుని వేలాడుతున్న మధు మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అనంతరం పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోద చేసి బాధితురాలి భర్తను అరెస్టు చేశారు. ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

## రాజకీయాలు ఆపాదించి దళిత అధికారులను బలి పశువులు చేయొద్దు

**పోస్టింగ్ లలో అగ్రవర్ణాల అధికారులకు ఒక న్యాయం దళిత అధికారులకు మరో న్యాయం తగదు**

**ఐ & పిఆర్ జాయింట్ డైరెక్టర్ కస్తూరి బాయి పోస్టింగ్ అంశంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ లేఖ**

**విజయవాడ (జై భీమ్ న్యూస్)**

సమాచార పౌర సంబంధాల శాఖలో ఎలాంటి ఆరోపణలు,పాత్ర లేని దళిత మహిళ అధికారి కస్తూరిబాయి కి తక్షణమే పోస్టింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు.ఈ మేరకు ముఖ్యమంత్రి మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి రాసిన లేఖలో సురేష్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొన్ని పత్రికలకు ప్రభుత్వ ప్రకటన ఇచ్చే అంశంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను అందరికీ పోస్టింగులు ఇచ్చి ఎలాంటి తప్పు చేయని,అసలు సంభందం లేని మహిళా అధికారి జాయింట్ డైరెక్టర్ తేళ్ల కస్తూరిబాయి కి పది నెలలుగా పోస్టింగ్ ఇవ్వకుండా ఉంచటం సహజన్యాయ సూత్రాలకు విరుద్ధమని తెలిపారు.పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వడం,ఇవ్వకపోవటం పై ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేసే బాధ్యత ఐ అండ్ పిఆర్ కమీషనర్ పరిధిలో ఉంటుందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో కమిషనర్ గా పనిచేసిన విజయకుమార్ రెడ్డి పై మాత్రం ఎలాంటి విచారణ,చర్యలు లేకుండా అతన్ని కేంద్ర సర్వీసులకు పంపటం అక్షేపణీయమని తెలిపారు.అందులో మిగతా అధికారులకు కూడా తిరిగి పోస్టింగ్ లు ఇచ్చారని కేవలం దళిత మహిళా అధికారి అయిన కస్తూరిబాయికి మాత్రం అధికారులు పోస్టింగ్ ఇవ్వకపోవడం ఆమె పట్ల అధికారులకు ఉన్న వివక్ష,అవమానకర వైఖరి వల్లే అయి ఉంటుందని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ విజిలెన్స్ విచారణలో కస్తూరిబాయి పాత్ర ఏమీ లేదని,ఆమెపై ఎలాంటి ఫిర్యాదులు కూడా లేవనే విషయం ఉన్నతాధికారులకు తెలుసని అన్నారు.కస్తూరి బాయి కి పోస్టింగ్ ఇవ్వకుండా ఉండడానికి ,ప్రభుత్వ పెద్దలు,అధికారుల వద్ద ఆమెను ఇబ్బంది పెట్టేలా,ఆమెకు ఒక రాజకీయ పార్టీ ముద్ర వేసేలా కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో కథనాలు ప్రచురించి కుట్రలు చేస్తున్నారని తెలిపారు.దళిత అధికారులు,ఉద్యోగులకు రాజకీయాలను ఆపాదించి బ్లాక్ మెయిల్ చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని దళిత అధికారులు,ఉద్యోగులను కోరారు.దళిత మహిళా అధికారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా,ఆత్మస్థైర్యం దెబ్బతినేలా కథనాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని సురేష్ బాబు కోరారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి పార్థసారథి ఈ అంశంలో జోక్యం చేసుకొని తక్షణమే ఆమెకు తిరిగి పోస్టింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని,తద్వారా దళిత అధికారులు,ఉద్యోగులకు ధైర్యం,ఆత్మగౌరవం పెంచేలా భరోసా కల్పించాలని సురేష్ బాబు కోరారు.



జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem




# అర్జున్ చక్రవర్తి నుంచి మేఘం వర్షించదా పాట

టాలీవుడ్ యువ నటుడు విజయ రామరాజు టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం'అర్జున్ చక్రవర్తి'. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలనచిత్ర వేదికలలో 46కి పైగా అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' అనే పాటను విడుదల చేశారు. విఘ్నేష్ బాస్కరన్ ఈ అందమైన ప్రేమ గీతాన్ని కంపోజ్ చేయగా.. విక్రాంత్ రుద్ర రాసిన సాహిత్యం మనసును హత్తుకునేలా ఉంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్, సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్‌తో ఆకట్టు-కున్నారు. ఈ పాటలో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ ఆకట్టు-కునేలా ఉంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు- హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో 'అర్జున్ చక్రవర్తి' అలరించ బోతుందని ఈ పాట తెలియజేస్తుంది. విజయ రామరాజు, సిజా రోజ్, హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి, దుర్గేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాకి శ్రీని గుబ్బల నిర్మాతగా, ఈడే కృష్ణ చైతన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి విఘ్నేష్ బాస్కరన్ సంగీతం అందించగా, జగదీష్ చీకాటి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ నందన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సినిమాకు కృష్ణకాంత్ సాహిత్యం, రవీంద్ర పుల్లె సంభాషణలు రాశారు. పూజిత తాడికొండ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, విష్ణు వర్ధన్ కలర్స్ ని అందించారు. పబ్లిసిటీ- డిజైన్ స్కేల్ టిల్ట్ స్టూడియోస్, వివిఎక్స్ మ్యాడ్‌హౌస్ వివిఎక్స్ చేయగా, తేజస్వి సజ్జా పిఆర్‌ఓ గా వ్యవహరించారు, హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్ బాధ్యతలు చూసుకుంది.

# సినీ కార్మికుల సమ్మె..చిన్ననిర్మాతల భేటీ

టాలీవుడ్ లో గత ఐదు రోజులుగా షూటింగ్స్ లేక మూగబోయింది. వేతనాల పెంపుపు పై కార్మిక సంఘాలకు, ఫిల్మ్ ఛాంబర్ కు మధ్య మొదలైన వివాదం బంద్ కు దారి తీసింది. ఈ విషయమై గురువారం పలువురు చిన్న సినిమా నిర్మాతలతో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీ. కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న సినిమాల నిర్మాతలతో సమావేశం నిర్వహించాము. చిన్న నిర్మాతలు మార్కెటింగ్ లేక థియేటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సినిమాల వల్లే కార్మికుల మనుగడ ఉంది. ఇప్పటి వరకు తీసుకున్న జీతం కంటే 25శాతం జీతాలు తక్కువ తీసుకోవాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. మేము ఒక్క పైసా పెంచమని నిర్మాతలు చెప్పారు. ఎవరితో అయినా సినిమాలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఏం నిర్మాణం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని చెప్పారు.రూ. 4 నుండి 5 కోట్లు- చిన్న సినిమాకు ఖర్చు అవుతుంది. చిన్న సినిమా నిర్మాతలు ఇప్పటి నుంచి ఎవరితో అయినా సినిమాలు చేసుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ మీద దాడి చేస్తే తాట తీస్తాం.పెద్ద హీరోలకు నిర్మాతలు తమ బాధలు చెప్పుకున్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు విడనాడాలి. రెండు రోజుల్లో సమ్మె ముగుస్తుందని భావిస్తున్నా...నిన్ననే దిల్ రాజుతో మాట్లాడను మళ్ళీ ఎప్పుడు కబురు పంపినా మాట్లాడడానికి మేము సిద్ధం అన్నారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ చాంబర్, కౌన్సిల్ మాత్రమే ఈ సమస్య పై మాట్లాడే అధికారం ఉంది.తొందరలోనే సమ్మె ముగుస్తుందని ఆశిస్తున్నాం. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే తెలుగు రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఇస్తున్నాం. చిన్న సినిమా బ్రతికితేనే సినిమా బ్రతుకుటుంది.98 శాతం ఫెల్యూర్ ఉంది. నిర్మాత చనిపోతూ కార్మికులను బ్రతికిస్తున్నాడు. అసలు ఇస్తున్న రెమ్యునరేషన్ ను 25 శాతం తగ్గించి ఇవ్వాలని అనుకున్నాం. కానీ స్టార్ హీరోలతో తీయని సినిమా ఏదైనా చిన్న సినిమానే. నిర్మాతలు కోమాలో ఉన్నారు. ఆక్సిజన్ తీసేసి మమ్మల్ని చంపేయవద్దు. ఈ సమస్య ఛాంబర్ లోనే పరిష్కరించుకుంటాం. ఇతరుల ప్రమేయం అవసరం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు.



# శ్రీలీలతో నిర్మాతలకు భరోసా

**హీరోయిన్‌గా, డ్యాన్సర్‌గా డ్యూయల్ రోల్**

శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగ్గైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాసీ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏ టు- జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చేస్తుంది కిస్సిక్ బ్యూటీ-. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ-టె-న్షన్ కావాలా వైరల్ వయ్యారీతో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారీగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ-గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు- హీరోయిన్‌గా, ఇటు- ఐటమ్ గర్ల్ గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవరైంది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్ట్స్ రవితేజ మూవీ మాస్ జాతరలోనూ అటు- క్లాసీ లుక్, ఇటు- మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుందా ఎ÷-లాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.

# మణిరత్నం మరో లవ్‌స్టోరీ

**యువహీరో ధ్రువ్ విక్రమ్‌తో మూవీ**



ప్రముఖ దర్శకుడు మణిరత్నం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది హృదయాలను తాకే అందమైన ప్రేమ కథలు. అయితే ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన 'థగ్‌లైఫ్' చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితంగా కొంత నిరాశకు లోనైన మణిరత్నం, తన ఫేవరెట్ జోనర్ అయిన లవ్ డ్రామా వైపు మళ్లీ రీటర్న్ అవ్వడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఆయన కొత్తగా తెరకెక్కించబోయే చిత్రంలో తమిళ యువ హీరో ధ్రువ్ విక్రమ్, కన్నడ బ్యూటీ- రుక్మిణి వసంత్ హీరో హీరోయిన్లుగా నటించనున్నారు. తొలిసారి స్క్రీన్ పై కలసి నటించనున్న ఈ జంట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని భావిస్తున్నారు.ప్రేమ, కుటుంబ సంబంధాలు, వ్యక్తిగత సంఘర్షణలు అన్నీ కలగలిపిన ఒక భావోద్వేగ భరితమైన కథతో మణిరత్నం ఈ సినిమాను రూపొందించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. నవంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం అందించనున్న ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ మరో స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది. మణిరత్నం గత సినిమాలకన్నా పూర్తి భిన్నంగా, కొత్త ఎనర్జీతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని తెలిసింది. కథలోని పాత్రలు, వారి మధ్య ఉన్న బంధాలు ప్రేక్షకులకు కొత్తగా అనిపించేలా మణిరత్నం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత మణిరత్నం మళ్లీ ఓ క్లాస్ లవ్ స్టోరీతో వెండితెరపై సందడి చేయబోతుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ప్రభాస్ స్పిరిట్ కోసం ఆఫర్

**నటించాలనుకునే యువతకు ఛాన్స్**

అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళీ పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటులను ఆడిషన్స్‌లో పాల్గోనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గోనేవారు పాత్ర కోసం తమ జుట్టు- కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు- పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.





# విడాకుల ర్యూమర్స్‌ను తోసిపుచ్చిన సంగీత

సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫొటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు- పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు- సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచర్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీ-వల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.